ప్రశాంత జీవనం సాగించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ప్రతి ఒక్కరూ ఒత్తిడి, ఆందోళన లేని ప్రశాంత జీవనం సాగించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో మెజిస్ట్రేట్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమస్యలు తలెత్తిన సందర్భంలో వైద్యులను సంప్రదించాలన్నారు. అంతే కాకుండా ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే ఉచిత న్యాయసేవాధికారి సంస్థ ను సంప్రదించి న్యాయం పొందవచ్చునన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మెజిస్ట్రేట్

చికెన్ ధరలు ఢమాల్

- కేజీ రూ.240 నుంచి రూ.180కి తగ్గిన రిటైల్ ధర
- రూ.180 నుంచి రూ.140కి పడిపోయిన లైవ్ చికెన్ ధర
- నష్టాల బాటలో పౌల్ట్రీ రైతులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

చికెన్ ధరలు నేలను తాకాయి. రిటైల్ ధర రూ.180 కాగా లైవ్ చికెన్ రూ.140 మించడంలేదు. రైతు ధర రూ.108కి చేరింది కార్తీకమాసం రాక మునుపే ధరలు నేల చూపులు చూస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఓ వైపు పెరుగుతున్న మేత ధరలు, విద్యుత్ ఛార్జీలకు తోడుగా నిలకడ లేని ధరలు వంటి పరిణామాలు ఈ పరిశ్రమపై ఆధార పడిన వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఏడాదిలో మూడు నెలలు పౌల్ట్రీ పరిశ్రమ ఆశాజనకంగా ఉంటుంది. మిగతా తొమ్మిది నెలల పాటు అటు ఇటుగా పరిస్థితి ఉంటుంది. కోళ్ల పెంపకానికి అయ్యే ఖర్చు, వచ్చే ఆదాయానికి సరిపోతుండటంతో శ్రమ వథా అవుతుందని పౌల్ట్రీ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయం తరువాత పెద్ద పరిశ్రమగా పౌల్ట్రీ ఉంది. సుమారు 300 కోళ్ల ఫారాలు ఉన్నాయి. కిలో కోడి పెంపకానికి, మార్కెట్ చేరుకోవడానికి రవాణా ఖర్చు కలిసి రూ.120 కాగా రైతు ధర రూ.108 నుంచి రూ.130లకు మాత్రమే పరిమితమవుతోంది. కేజీ బాయిలర్ కోడి రైతు ధర రూ.108 కాగా రిటైల్ ధర రూ.140కి చేరింది. కేజీ చికెన్ ధర రూ.180 కాగా స్కిన్ లెస్ రిటైల్ మార్కెట్లోరూ.200 చొప్పన విక్రయాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఐదు కోట్ల కోళ్ల పెంపకం సరాసరిగా ఉత్పత్తి జరుగుతుందని అంచనా. దీనిలో 30శాతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే ఉత్పత్తి జరుగుతుంది. ప్రత్యక్షంగా 20 వేలమంది, పరోక్షంగా మరో 20 వేల మంది మొత్తం 40 వేల మందికి ఈ రంగంపై ఉపాధి పొందుతున్నారు. ఈ పరిశ్రమకు లారీ పరిశ్రమ అనుబంధంగా ఉపాధి లభిస్తుంది. రైతుల వద్ద కోళ్లను కొనుగోలు చేసి లారీ యాజమాన్యాలు ఒడిశా, బీహార్ బెంగాల్ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తుంటాయి.

అత్యధికంగా ఎగుమతి జరిగే బీహార్, బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు ప్రస్తుతం ఎగుమతులు పడిపోయాయి. అక్కడ ప్రభుత్వాలు పౌల్ట్రీ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించడంతో కోళ్ల ఉత్పత్తి ఘననీయంగా పెరిగింది. ఈ ప్రభావం జిల్లాలోని పౌల్ట్రీ పరిశ్రమపై గోరుచుట్టుపై రోకలి పోటులా మారింది. గత రెండేళ్లుగా కోళ్ల ఫారాలలో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు. ఏటా పెట్టుబడి ఖర్చులు పెరిగిపోవటం రాబడి క్రమ క్రమంగా తగ్గిపోవటమే కారణమని రైతులు చెబుతున్నారు. కోడి పిల్ల ధర రూ.35 కాగా లేబర్ చార్జీ రూ.6,మెడిసిన్ ఖర్చు రూ.10, కరెంట్ బిల్లు రూ.1, వరిపొట్టుకు రూ.5,ఇతర ఖర్చులు రూ.3, ట్రేడర్ తరుగుదల కింద రూ.40, మొత్తంగా రెండు కిలోల కోడి పెంపకానికి రూ.240 ఖర్చు అవుతోంది.కిలో లైవ్ కోడి రూ.130 చొప్పున విక్రయిస్తే కొంత మేర ఆశాజనకంటా ఉన్నట్లేనని రైతులు చెబుతున్నారు. కోళ్లఫాంలో 10వేల కోళ్లను పెంచితే కోడికి(2కిలోలు) రూ.240 చొప్పున రెండు నెలలకు సుమారు రూ.24లక్షల ఖర్చుఅవుతోంది.

కోళ్ల పెంపకానికి మొక్కజొన్న, సోయా దాణాను అధికంగా వాడుతుంటారు. మొక్కజొన్న దాణా టన్నుకు ఏడాదిలో రూ.18వేల నుంచి రూ.25వేలు, సోయా రూ.50వేల నుంచి రూ.80వేలకు పెరిగింది. దీంతో దాణా ఖర్చు రెట్టింపైంది. అదే స్థాయిలో కోడి ధర పెరగకపోవడంతో నష్టాలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు.సాధారణంగా రెం డు కిలోల కోడిగా ఎదిగేందుకు రెండు నెలల సమయం పడుతుంది. ఈ కాలంలో కోడి మూడున్నర కిలోల దాణా తింటుంది. కిలో దాణాకు రూ.60 వ్యయం అనుకుంటే, మూడున్న ర కిలోలకు రూ.210 వరకు ఖర్చు వస్తుంది. దీంతో బ్యాచ్‌లు వేసేందుకు రైతులు వెనకడుగు వేస్తున్నారు.

చికెన్ ధరలు ఆశాజనకంగా లేవు

చికెన్ ధరలు గత కొంతకాలంగా ఆశాజనకంగా లేవు. ఏడాదిలో ఒకటి లేదా రెండు నెలలు మాత్రమే గిట్టుబాటు ధర వస్తుంది. మిగిలిన కాలమంతా నష్టాలు తప్పటంలేదు. దీంతో ఈ ఏడాది అత్యధిక మంది రైతులు కొత్త బ్యాచ్‌లు వేయలేదు. ఫలితంగానే ప్రస్తుతం లైవ్ కేజీ రూ.108 చొప్పున కొనుగోలు జరుగుతుంది. లేని పక్షంలో ధరలు ఇంకా నేలను తాకే అవకాశాలు లేకపోలేదు. ప్రభుత్వ ప్రోత్సాహం లేక తొలుత పౌల్ట్రీ రంగం నష్టపోవటంతో పాటు అనుబంధ వ్యాపారాలపైనా ప్రభావం చూపుతోంది. ఉపాధి దెబ్బతింటోంది.

- బి. కమలాకర్ , హోల్‌సేల్ వ్యాపారి

గోగుల్లంక -గుత్తెనదీవి రేవు వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక

చెలరేగిపోతున్న ఇసుక మాఫియా

- చోద్యం చూస్తున్న అధికారులు
- ధరలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వానికి ప్రజల విజ్ఞప్తి

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఎవరికి ఆన్‌లైన్‌లో ఇసుక దొరకక పోవటంతో రాజకీయ నాయకుల అండదండలతో అక్రమార్కులు దర్జాగా ఇసుక తరలించుకు పోతుంటే అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది.ఐ.పోలవరం మండలం గోగుల్లంక - గుత్తెనదీవి రేవు వద్ద ఇసుక మాఫియా చెలరేగి పోతున్నారు. ట్రాక్టర్ల ద్వారా గుట్టు చప్పుడు కాకుండా ఇసుకను తరలిస్తూ రహస్య ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు. కొందరికీ పడవలతో పాటు ట్రాక్టర్లు కూడా ఉండటంతో వారే ఎక్కువ సరఫరా చేస్తున్నారు. ట్రాక్టర్లు నడిరేవారికి డ్రయివింగ్ లైసెన్స్‌లు లేకుండా నడుపుతున్నారు. స్థానిక పోలీసులు చూసీ చూడనట్లుగా వ్యహరిస్తున్నారు. మండలంలో ఇతర గ్రామ పంచయతీ పరిధిలో ఉన్న నిర్మాణదారులకు టాక్టర్ ఇసుక లోడింగ్ రవాణా చార్జీలతో కలుపుకొని రూ.4వేలకు అమ్ముతున్నారు. ఇసుక సరఫరా అవుతున్న ప్రదే శంలో ఉన్న స్థానికులకు ట్రాక్టరు ఇసుకను రూ.3వేలకు అమ్ముతున్నారు. గోదావరి ఇసుక పక్కదారి పడుతున్నా రెవెన్యూ, మైనింగ్ శాఖధి కారులు పట్టించు కోవటం లేదు. ఆన్‌లైన్ బుక్ అవ్వకపోవడంతో మధ్యవర్తులను ఆశ్రయి స్తున్నారు. ఆన్‌లైన్‌లో బుక్కింగ్ ద్వారా ఇసుక వస్తుందని నమ్మకం లేకుండా పోయింది. పడవల ద్వారానే ఇసుక ఎగుమతి అవుతోంది.ఇదంతా ఒక పథకం పేరిట లారీల కొలదీ ఇసుకను తరలిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అక్రమ ఇసుకను అరికట్టి తక్కువ ధరకు ఇసుకను ప్రభుత్వం అందుబాటులో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పులు ఈ ప్రభుత్వంలో చేయకూడదని ప్రజలు అంటున్నారు. టిడిపిలో ఉన్న నాయకులు తమను పక్కన పెట్టి వ్యవహరిస్తున్నారని జనసేన నాయకులను ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక

ఇసుక ఉన్నా.. ఇబ్బందులే

మండలంలో చుట్టూ గోదావరి ఉన్నా వినియోగదారులకు ఇసుక కోసం అవస్థలు పడుతు న్నారు. సక్రమంగా ఇసుక లభ్యం కాక భవన నిర్మాణ కార్మికులు ఇక్కట్లు తప్పడం లేదు. మండలంలో ఇసుక ర్యాంపులకు ప్రభుత్వం ఇప్పటి వరకు అనుమతులు ఇవ్వన ప్పటకీ, అక్రమ ఇసుకను ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇసుకను ప్రజలకు అందుబాటులో సరఫరా చేయాలి.

-గాలిదేవర కృపానందం, జి.వేమవరం

బాధ్యతలు చేపట్టిన అధికారులకు సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండల సర్పంచుల సమైక్య అధ్యక్షతన ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను సన్మానించారు. పంచాయతీ అధికారి శాంత లక్ష్మి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు.బాబ్జి రాజు, విస్తరణాధికారి బి.మంగా దేవీలను మండల సర్పంచుల సమైక్య అధ్యక్షతన గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అధికారులకు అభినందనలు తెలిపిన వారిలో సర్పంచులు నక్క అరుణకుమారి, కరాటం ప్రసన్న, చొల్లంగి శివాలి, దాసరి అరుణ్, రేలంగి దుర్గారావు,నాయకులు చంద్రశేఖర్, ప్రవీణ్, అప్పాజీ, డేవిడ్ పాల్గొన్నారు.

డిపిఒ శాంత లక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సర్పంచ్‌లు, నాయకులు

రైల్వే పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి- అమలాపురంసిటీ

కోటిపల్లి- నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు వేగవంతంచేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్‌కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ మహేష్‌కుమార్, రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశమై సమీక్షించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి -మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసు కోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాల్లో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు. ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బట్నవిల్లి నుంచి గుడిమెళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు, చింతపల్లి దగ్గర ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైప్లైన్‌ను క్రాస్ అవుతుందని అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఒఎన్‌జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని.. పైప్ లైన్లు దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఒఎన్‌జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని ఆ చెరువు మీద ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని సంబంధిత గ్రామ పంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు రైల్వే లైన్ అలైన్మెంట్‌లో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకో వాలని సూచించారు. శాఖల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను క్రోడీకరించి రైల్వే అధికారులకు అందిస్తామన్నారు. రైల్వే అధికారులు వాటికి తగ్గట్టు అవసరమైన చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం రైల్వే లైన్ అలైన్మెంట్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వంటివి చేస్తూ రైల్వే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు. రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల స్వప్నమని.. ఈప్రాంతంలో రవాణా సౌక ర్యాలు తక్కువగా ఉన్నాయని.. ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వేలైన్ను నిర్మించాలని అన్నారు. వ్యవసాయ ఉత్ప త్తులను రవాణా చేయడానికి రైల్వే మార్గం చౌకైనదన్నారు. 2000లో శంకుస్థాపన చేసిన రైల్వే లైన్ను ఇప్పటికీ పూర్తి చేయకపోవడం బాధాకర మన్నారు. ప్రతిసారి రైల్వేలైన్మెంట్లు మారుస్తు న్నారని ఇంతవరకు భూసేకరణ పూర్తి చేయ లేదని.. అలైన్మెంట్, భూ సేకరణ పూర్తి చేసి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని అన్నారు. రాజకీ యంగా అన్ని రకాలుగా రైల్వే నిర్మాణానికి సహకరి స్తామని నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరిత గతిన రైల్వేలైన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జెసి టి.నిషాంతి, అమలాపురం కొత్తపేట రామ చంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారులు కె.మాధవి, శ్రీకర్, కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసి స్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.రామ లింగరాజు, వివిధ జిల్లా అధికారులు తహశీల్దారులు, ఒఎన్‌జి గెయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు : ఎంఎల్‌ఎ దాట్ల

ప్రజాశక్తి- ముమ్మిడివరం

గ్రామీణ ప్రాంతాల్లో సిసి రోడ్ల నిర్మాణంతో నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు చేపడతామని ముమ్మిడివరం శాసన సభ్యుడు దాట్ల సుబ్బరాజు అన్నారు. ఈ నెల 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ నిధులు సుమారు రూ.13 కోట్ల 43 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టనున్నామని గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధులతో నియోజక వర్గ ప్రధాన కేంద్రమైన ముమ్మిడివరం మండలంలో 15 గ్రామాల్లో 33 ప్రాంతాలలో రూ.2కోట్ల91 లక్షలతోను, కాట్రేనికోన మండలంలో 11 గ్రామాల్లో 48 ప్రాంతాల్లో రూ.2 కోట్ల82లక్షలతోను, ఐ.పోలవరం మండలంలో 13 గ్రామాల్లో 46 ప్రాంతాల్లో రూ.4కోట్ల 26 లక్షలతోను, అలాగే తాళ్ళరేవు మండలంలో 11 గ్రామాల్లో 67 ప్రాంతాల్లో రూ.3 కోట్ల43 లక్షలతో సి.సి రోడ్లు నిర్మా ణ పనులకు ప్రణాళికలు రూపొందిం చామన్నారు. వీటికి పల్లె పండుగలో శంకుస్థాపన చేయనున్నామని ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు తెలిపారు.

పల్లె పండుగను విజయవంతం చేయాలి

ఈ నెల 14 నుంచి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని ముమ్మిడివరం ఎంపిపి కోలా గంగా భవాని సూచించారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలు నందు ఎంపిడిఒ తాడి వెంకటాచార్యులు అధ్యక్షతన గురువారం వివిధ శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి గంగా భవాని ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14 నుంచి 21 వరకు జరుప తలపెట్టిన పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో చేపట్టనున్న 31పనులను సుమారుగా రూ.2 కోట్ల 85 లక్షలు మంజూరైనట్లు, వీటికి 14న ఎంఎల్‌ఎ సుబ్బరాజు చేతులు మీదుగా శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. సమా వేశంలో ఎఒ ఎఎన్.శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ ఇన్‌ఛార్జ్ పివి.శ్రీని వాస్, కోలా బాబ్జి సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎమ్.సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి సిహెచ్.లక్ష్మి కళ్యాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వి.నానాజీరావు, ఎం పిటిసి సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్య దర్శులు, ఎపిఒ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

15న 39 పనులకు భూమి పూజ

కపిలేశ్వరపురం: పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఎన్‌ఆర్‌జిఎస్ నిధుల నుంచి మంజులైన 39 పనులకు ఈనెల 15 నుంచి భూమి పూజ చేయనున్నట్లు ఎంపిడిఒ కె.రత్నకుమారి తెలిపారు. దీనికి సంబంధించి గురువారం ఆమె వివరాలను వెల్లడించారు. మండలంలోని కోరి మిల్లిలో ఉదయం 9 గంటలకు, కపిలేశ్వరపురంలో ఉదయం 10 గంటలకు, అచ్యుతాపురంలో మధ్యాహ్నం 12 గంటలకు, వల్లూరులో మధ్యాహ్నం 12:30 గంటలకు, అద్దంకివారిలంకలో మధ్యాహ్నం 3 గంటలకు, భూమి పూజ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు,పాల్గొనేలా సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అవగాహన కల్పించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

మద్యం షాపులకు 401 దరఖాస్తులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రయివేటు మద్యం షాపులకు గురువారం రాత్రికి 401 దరఖాస్తులు వచ్చినట్లు ముమ్మిడివరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ ఇన్ ఛార్జ్ సిఐ ఎల్.చిరంజీవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముమ్మిడివరం ప్రోహిబిషన్ అండ్ ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలో ముమ్మిడివరం, కాట్రేనికొన మరియు ఐ పోలవరం మండలాల పరిధిలో మొత్తం 13 మద్యం షాపులకుగాను ఐ. పోలవరం మండలంలోని 3 షాపులకు 106 దరఖాస్తులు, కాట్రేనికొన మండలంలోని 6 షాపులకు గాను 154 దరఖాస్తులు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని 3 షాపులకు గాను 96 దరఖాస్తులు అలాగే గ్రామీణ ప్రాంతానికి సంబంధించి 45 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి మరో రోజు మాత్రమే గడువు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

గెద్దనాపల్లి సర్పంచ్‌ను సన్మానిస్తున్న నాయకులు

సర్పంచ్ 'దంతులూరి'కి ఘన సన్మానం

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఉత్తమ సర్పంచిగా ఎంపికై అవార్డు తీసుకున్న గెద్దనాపల్లి సర్పంచ్ దంతులూరి సీతారామకష్ణంరాజును ప్రజలు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజా జీవితంలో పేదలకు చేసిన సేవలకు ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఆ గుర్తింపులో భాగంగానే అధికారుల నుండి అవార్డులు అందుకోవడం గొప్ప ఘనతని కొనియాడారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రజా జీవితంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాట్ల పవన్, మండల సర్పంచుల సమైక్య అధ్యక్షులు గంటి వెంకట సుధాకర్, సర్పంచ్లు రమేష్, జి.సత్యనారాయణ, విత్తనాలు వెంకటరమణ , లక్ష్మీరమణారావు, వెంట్రు సుధీర్, పిఎసిఎస్ సిఇఒ ప్రేమేశ్వరరావు, టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



రతన్‌టాటా మృతికి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్‌టాటా మృతికి పలువురు గురువారం ఘన నివాళి అర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నారు.

రామచంద్రపురం: భారత్ గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి రతన్ టాటా మృతి తీవ్ర దిగ్భ్రాంతి కి గురిచేసిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. జాతీయ, అంతర్జాతీయ వాణిజ్య యవనికపై తనదైన ముద్ర వేసిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. టాటా గ్రూపును రూ.10 వేల కోట్ల డాలర్ల సామ్రాజ్యంగా విస్తరింపజేసిన సమర్థ వ్యాపారవేత్త అని, భారత ఆటోమొబైల్ సంస్థలకు కార్లు తయారు చేసే సత్తా లేదన్న అపప్రథకు 'ఇండికా' కారు తయారీతో అడ్డుకట్ట వేసిన మేధావి అని, నష్టాల్లో ఉన్న బ్రిటన్ కంపెనీలు జాగ్వార్, లాండ్‌రోవర్‌లను కొని లాభాలబాటలోకి నడిపించిన గొప్ప నాయకుడని, విలువలతో కూడిన వ్యాపారానికి చిరునామాగా నిలిచిన మహనీయుడన్నారు. వంట గదిలో వాడుకొనే ఉప్పు నుంచి విమానం దాకా ఆకాశమే హద్దుగా విస్తరించిన వాణిజ్య విశ్వరూపం అని, టాటా గ్రూప్స్ వాటా నుంచి 60-65 శాతం స్వచ్ఛంద సంస్థలకి ఇచ్చిన గొప్ప సేవా మూర్తి రతన్ టాటా అని కొనియాడారు. దేశం గర్వించదగ్గ నాయకుల్లో ఆయన ఒకరిని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

అమలాపురం రూరల్: రతన్ టాటా భారతీయ వ్యాపారవేత్త, పరోపకారి, ఆయన అత్యంత విశిష్ట పౌర పురస్కారాలను అందుకున్నారు.రతన్ టాటాకు నా చిత్ర నివాళి అంటూ గురువారం అమలాపురం మండలం పాలగుమ్మి జెడ్‌పి ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు పోలిశెట్టి నరసింహ చంద్ర కుమార్ వాటర్ కలర్స్, కలర్ పెన్సిల్స్ ఉపయోగించి రతన్ టాటా చిత్రాన్ని వేశారు


రతన్ టాటా చిత్రం

క్రీడా పోటీల్లో విజేతలకు అభినందన

ప్రజాశక్తి-అంబాజీపేట

రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీల్లో విజేతలకు పలువురు గురువారం అభినం దనలు తెలిపారు. కోడూరులో ఈనెల 4,5 తేదీల్లో జరిగిన యు-19 స్కూల్ గేమ్స్ పోటీలలో అంబాజీపేట శ్రీనివాస టైక్వాండో క్లబ్ విజేత ఎబి.చైతన్య సిల్వర్ మెడల్, 6, 7, 8 తేదీల్లో తిరుపతిలో నిర్వహించిన యు-4, యు-17 స్కూల్ గేమ్స్ పోటీల్లో నందంపూడికి చెందిన ఎం.మౌనిక సిల్వర్ మెడల్ సాధించా రని కోచ్ పి.త్రిమూర్తులు తెలిపారు. విజేతలను ఎస్‌ఐ కె.చిరంజీవి, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్ఎం సాయిరాం, విద్యాకమిటీ వైస్ ఛైర్మన్ బండారు అమ్మాజీ, పిఇటిలు ఆదిలక్ష్మి, సూర్యకుమారి, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు అభినందించారు.

'టైక్వాండో' విజేతలను అభినందిస్తున్న ఎస్‌ఐ చిరంజీవి, కోచ్‌లు

శాంతియుతంగా ఉత్సవాలను నిర్వహించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే భేతాళ స్వామి ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొత్తపేట డిఎస్‌పి గోవిందరావు అన్నారు. అంబాజీపేటలో ఈనెల 16న జరిగే భేతాళస్వామి ఉత్సవాల సంద ర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. 13 వాహనాలు వద్ద వాలంటీర్లను నియమించుకోవాలని ట్రాఫిక్కుకు అంతరాయం కలగకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉత్సవాలు జరుపుకోవాలని పి.గన్నవరం సిఐ ఆర్ భీమరాజు ఉత్సవ కమిటీకి పలు సూచనలు చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బాణసంచా కాల్పులతో పోటాపోటీ తల ప్రదర్శనలు తగవన్నారు. అన్నదాన సేవా కార్యక్రమాల్లో మీయొక్క బల ప్రదర్శనలు ప్రదర్శించుకోవాలన్నారు. స్వామి తీర్థ మహోత్సవాల్లో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీదే అన్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ కె.చిరంజీవి, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, దొమ్మేటి రామారావు, జెడ్‌పిటిసి మాజీ సభ్యుడు బొంతు పెదబాబు, శీలం అర్జునరావు, దొమ్మేటి సత్య మోహన్, డి.సాయికష్ణ, డి.పరమేశ్వరరావు, మట్టపర్తి రాము, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కొత్తపేటి డిఎస్‌పి గోవిందరావు

నేరాలు ఘోరాలు

డ్రగ్స్ కేసులో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - రాజానగరం

పుట్టిన రోజు వేడుకలపై దాడి చేసి డ్రగ్స్ వాడుతున్న నలుగురు యువకులను అరెస్టు చేసి కోర్టుకు తరలించామని తూర్పు మండల ఇన్‌ఛార్జి డిఎస్‌పి జి.దేవకుమార్ తెలిపారు. రాజానగరం పోలీస్‌స్టేషన్‌లో గురువారం సిఐ ప్రసన్నవీరయ్యగౌడ్, ఎస్ఐ మనోహర్‌తో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ నెల 9వ తేదీ రాత్రి రాజానగరం మండలం జి.ఎర్రంపాలెం పరిధిలోని భూపాలపట్నం సమీపంలో సీరా స్టూడియో స్పేస్ గెస్ట్ హౌస్‌లో తాడేపల్లిగూడెంకు చెందిన దేవాభక్తుని దినేష్ పుట్టిన రోజు వేడుకలు జరిగాయన్నారు. సుమారు 33 మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. దినేష్ ఉపయోగించే టెలిగ్రాం యాప్ లో క్రిప్టో కరెన్సీ ద్వారా రూ.32 వేలకు నాలుగు గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్ కొనుగోలు చేశాడన్నారు. వాటని డిటిడిసి కొరియర్ ద్వారా రప్పించుకున్నాడని తెలిపారు. ఈ డ్రగ్స్‌ను దినేష్‌తో పాటు అతని స్నేహితులు వేమన విక్రమ్‌రాధాగగన్, బాలం అజయ్, పవన్‌కుమార్ తీసుకోవాలని నిర్ణయించుకున్నారని తెలిపారు. మరో స్నేహితుడు అన్నవరంలో సాధువుల నుంచి 50 గ్రాములు గంజాయి తెచ్చుకున్నాడని తెలిపారు. ఈ పార్టీపై సిఐకు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారని తెలిపారు. గెస్ట్ ఆవరణలో దినేష్ కారులో నాలుగు గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, 50 గ్రాములు గంజాయి, కర్నాటక రాష్ట్రం చెందిన ఐదు లిక్కర్ ఫుల్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. కారును స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టామన్నారు. దినేష్, పవన్‌కుమార్‌లకు డ్రగ్స్ అలవాటు, అజయ్ పుష్పరాజ్‌కు గంజాయి అలవాటు ఉన్నట్లు విచారణలో గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామం నాలుగు రోడ్ల కూడలిలో ఎపిఎస్ఆర్‌టిసి బస్సు ఢీకొనడంతో చెక్కా కాశీవిశ్వనాథం తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానిక టిడిపి నాయకుడు పెన్మెత్స సుబ్బరాజు ఉచిత అంబులెన్స్‌లో కొవ్వూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

నల్లజర్ల- తాడేపల్లిగూడెం రోడ్డులో నల్ల వంతెన వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రకాశరావుపాలెం గ్రామానికి చెందిన నారకొండ జగదీష్(40) మృతి చెందాడు. అతని భార్య జయలక్ష్మి తీవ్ర గాయాలతో తాడేపల్లిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. నల్లజర్ల సిఐ నక్కా శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు జగదీష్ తన భార్య జయలక్ష్మి వైద్యం నిమిత్తం బైకుపై నల్లజర్ల వెళ్లారు. అనంతరం తిరుగుపయనమయ్యారు. వారు నల్లవంతెన వద్దకు వచ్చేసరికి ట్యాంకర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో జగదీష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన జయలక్ష్మిని అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం సంగాయిగూడెంలో అప్పుల బాధ తాళలేక దుంపనబోయిన శివ(32) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివ జంగారెడ్డిగూడెంలోని ఫైవ్ స్టార్ ఫైనాన్స్ కంపెనీలో పనిచేస్తున్నాడు. కుటుంబ అవసరాల నిమిత్తం అప్పులు చేశాడు. తీర్చే దారిలేక మనస్థాపానికి గురై గురువారం గడ్డి మందు తాగాడా. వెంటనే అతన్నిచికిత్స నిమిత్తం రాజమండ్రి గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. అతని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు .

మోసం కేసులో మహిళ అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

పలు ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తానని నమ్మించి మోసగించి బంగారు వెండి వస్తువులు చాకచక్యంగా అపహరించి, తప్పించుకు తిరుగుతున్న కేసులో సామర్లకోటకు చెందిన గంట చెంగను అరెస్ట్ చేసినట్లు సిఐ ఎ.కృష్ణ భగవాన్ తెలిపారు. రంగంపేట మండలం వీరంపాలెం పాకలు గ్రామానికి చెందిన బొక్కి సుందరమ్మ, కత్తిపూడికి చెందిన ఒక మహిళ, మండపేట పరిధిలో మరో మహిళను నిందితురాలు మాయమాటలతో నమ్మించి బంగారు, వెండి వస్తువులు అపహరించినట్లు చెప్పారు. ఆమె నుంచి 34.8 గ్రాముల బంగారం, 10 తులాల వెండిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ చెప్పారు. ఆమెను కాకినాడ కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు చెప్పారు.

ఇసుక అధిక ధరలతో ఆర్థిక భారం

ప్రజాశక్తి-కాకినాడ

రూ.15 వేలకు లభించిన 6 యూనిట్ల లారీ ఇసుక ధర రూ.36 వేలకు మించడం వల్ల అధిక ఆర్థిక భారంతో గృహ నిర్మాణ పనులు వాయిదా పడుతున్నాయని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. ఫలితంగా ఉదయం 6 నుండి 9 వరకు రోడ్ల మీద పనులకోసం పడిగాపులు పడుతున్న దుస్థితి వుందన్నారు. పేరుకు ఉచిత ఇసుక అయినా ట్రావెలింగ్ లోడింగ్ ఛార్జీలు అన్నీ కలిపి గంపెడవుతున్న అధిక రేట్ల ఇసుక అమ్మకాల వల్ల యజమానులు కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదన్నారు.

అనధికార బాణసంచా తయారీపై చర్యలు

ప్రజాశక్తి -సామర్లకోట

అనధికార బాణాసంచా తయారీపై కఠిన చర్యలు చేపడుతున్నట్టు సామర్లకోట సిఐ ఎ.కృష్ణభగవాన్ హెచ్చరించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా తయారు చెయ్యడం వల్ల ప్రమాదం సంభవిస్తే చుట్టుపక్కల ప్రజలకు పెను ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. దాని దృష్ట్యా అనుమతులు పొందిన వ్యాపారులు మాత్రమే అనుమతి పొందిన స్థలంలో బాణాసంచా తయారు చెయ్యాలన్నారు. ఇప్పటి వరకూ అనధికారికంగా తయారు చేస్తున్న నిర్వాహకులు నలుగురిపై కేసులు నమోదు చేసినట్టు సిఐ చెప్పారు. సామర్లకోట మండలంలో 6 బాణాసంచా విక్రయ దుకాణాలకు దరఖాస్తులు వచ్చినట్టు ఆయన తెలిపారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో గురువారం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని ఎంపిడిఒ హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక తనిఖీ అధికారి సింహాద్రి మాట్లాడుతూ గడచిన 2023-24 సంవత్సరంలో రూ.9.83 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. పనులకు సంబంధించి ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా గ్రామ సభల్లో అభ్యంతరాలు తెలిపితే వాటిపై విచారణ చేపడతామని తెలిపారు. గ్రామాల్లో జరిగిన ప్రతి పనిని సామాజిక తనిఖీలో పొందుపరచాలని లేకుంటే సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిపి తోట రవి, జెడ్‌పిటిసి తోట గాంధీ, ఎస్ఆర్‌పి సింహాద్రి, ఎపిఒ నాయుడు, సామాజిక తనిఖీ అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎంఎల్‌ఎ చినరాజప్ప పూజలు

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోటలో పలు ఆలయాల్లో పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా గురువారం సామర్లకోట పట్టణంలో వారు పలు దేవీ ఆలయాలను సందర్శించారు. మాచరమ్మ గుడి వీధిలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారిని, మట్టపల్లి వారి వీధిలోని సత్తమ్మ తల్లి అమ్మవారిని వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రజకుల వీధిలో ఏలేరు-గోదావరి కాలువ సమీపాన మధ్యన ఉన్న కావమ్మ పేరంటాళ్ల అమ్మవారిని ఎంఎల్‌ఎ చినరాజప్ప, బాబు దర్శించుకుని పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు అడబాల కుమార స్వామి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, గొల్తి సత్యనారాయణ, పడాల వీరబాబు, వల్లూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

15 నుంచి పల్లె పండుగ

ప్రజాశక్తి- తాళ్లరేవు రూరల్

ఈ నెల 15వ తేదీ నుంచి మండలంలోని 11 పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ కె.సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఉపాధి హామీ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి మంజూరైన పనులకు భూమి పూజ చేస్తారని తెలిపారు. 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఉదయం చొల్లంగి, చొల్లంగిపేట, జి.వేమవరం, పటవల, కోరంగి, తాళ్లరేవు, మధ్యాహ్నం పోలేకుర్రు, జార్జిపేట, నీలపల్లి, సుంకరపాలెం, ఇంజరం పంచాయతీల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ఆయా పంచాయతీ అధికారులు నిర్వహణ ఏర్పాట్లు చేయాల్సిందిగా ఎంపీడీవో ఆదేశించారు.

రైలులో ఆహార పదార్థాల తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట

స్వచ్ఛతా పఖ్వాడా కార్యక్రమాల్లో భాగంగా గురువారం సామర్లకోట రైల్వే స్టేషన్‌లోని బొకారో ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు ఆహార పదార్థాలు అందిస్తున్న ప్యాంట్రీ కార్లు తనిఖీలు చేపట్టారు. తొలుత రైల్వే స్టేషన్ మేనేజర్ రమేష్ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారం 2, 3లో ఫ్రూట్ స్టాల్స్, జ్యూస్ స్టాల్స్ తనిఖీ చేసి ఆహార నాణ్యత, పరిశుభ్రతా ప్రమాణాలను పరిశీలించారు, అనంతరం బొకారో ఎక్స్‌ప్రెస్‌లో ప్యాంట్రీ కార్‌లో ఆహారం నాణ్యతను పరిశీలించి, సిబ్బంది గుర్తింపు కార్డులు, ఆహార తయారీకి సంబంధించి సరకులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ రమేష్, చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కల్యాణి పాల్గొన్నారు.

హామీలతో నిరసన విరమణ

ప్రజాశక్తి-కాట్రేనికోన:

ఒఎన్‌జిసి కార్యకలాపాలను అడ్డగించి తమ గ్రామాభివృద్ధికి సహకరించాలంటూ సర్పంచ్ రంబాల రమేష్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని గురువారం ఉప్పూడి గ్రామస్తులు విరమించారు. ఒఎన్‌జిసి అధికారులు, డిఎస్‌పి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆందోళనలు విరమించారు. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంపీ గంటి హరీష్ మాధురి సమక్షంలో ఆదివారం సమావేశం నిర్వహించి గ్రామాభివద్ధికి తోడ్పడుతామని ఫోన్ చేసే అధికారులు హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు, రైతులు ఆందోళన విరమించడంతో వాహనాలు ఒఎన్‌జిసి డ్రిల్లింగ్ సైట్ లోనికి రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో నిలిచిపోయిన ట్రాఫిక్‌ను ఎస్ఐ క్రమబద్ధీకరించారు.

క్రమం తప్పకుండా మందులు వాడాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఫైలేరియా రోగులు క్రమం తప్పకుండా మందులు వాడటం ద్వారా వ్యాధిని నియంత్రించ వచ్చని స్థానిక బోధ నివారణ కేంద్రం హెల్త్ అసిస్టెంట్ కె.వీరబాబు తెలిపారు. ప్రతి గురువారం ఈ కేంద్రం ద్వారా పెద్దాపురం పరిసర గ్రామాలకు చెందిన బోద వ్యాధి రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. గత నెలలో స్థానిక సత్తమ్మ కాలనీ, గణేష్ కాలనీలలో బోధవ్యాధికి సంబంధించి 345 రక్తం శాంపిల్స్ సేకరించి పరీక్షలు నిర్వహించగా ఒకరికి కూడా ఈ వ్యాధి సోకినట్లు నిర్ధారణ కాలేదన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలో గత పది సంవత్సరాలుగా కొత్త బోధ వ్యాధి కేసులు గుర్తించలేదన్నారు. పదేళ్ల క్రితం బోధవ్యాధికి గురైన 214 మంది రోగులకు రెగ్యులర్‌గా మందులు సరఫరా చేస్తున్నామన్నారు. పెద్దాపురం మండలం కాండ్రకోట పిహెచ్‌సి పరిధిలోని కట్టమూరు గ్రామంలో బోధ వ్యాధి కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. కొన్నేళ్లుగా ఈ గ్రామంలో కూడా కొత్త కేసులు నమోదు కాలేదు అన్నారు.

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి -కరప

కరప మండలంలో డిగ్రీ ఉత్తీర్ణులైన యువకులు ఎంఎల్‌సి ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఎంపిడిఒ ఎం.అనుపమ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో సిబ్బంది ఆయా గ్రామాలలో డిగ్రీ ఉత్తీర్ణత చెందిన యువతీ యువకులకు అక్టోబర్ 21- 2021 నాటికి డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు అర్హులని ఓటు నమోదు చేసుకునేందుకు ప్రోత్సహించాలని ఆదేశించారు.

'పల్లె పండుగ'ను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలో ఈ నెల 14 వ తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పల్లె పండుగ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని 23 గ్రామాల్లో జరిగే ఈ పల్లె పండుగ సందర్భంగా ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప రూ.5.21 కోట్ల నిధులతో చేపట్టే అభివద్ధి పనులకు ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకూ ఎంఎల్‌ఎ చినరాజప్ప శంకుస్థాపనలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అధిక బరువుతో కీళ్ల అరుగుదల

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉంటే బరువు పెరుగుతారని దీంతో కీళ్ళు త్వరగా అరిగిపోయే అవకాశం ఉందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ చల్లా భావ తేజ పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెం ఎపిఎస్‌పి మూడో బెటాలియన్ పోలీసు విశ్రాంతి ఉద్యోగుల సంఘ కార్యాలయంలో భావశ్రీ ఆర్థోపెడిక్ అండ్ ఇఎన్‌టి క్లినిక్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జంక్ ఫుడ్ అధికంగా తీసుకోవడం, శారీరక వ్యాయామం లోపించడంతో స్థూలకాయం ఏర్పడుతుందని అన్నారు. దీంతో నడవలేని పరిస్థితి ఏర్పడటంతో పాటు అధిక రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులు, పక్షవాతం, వృంధత్వం వంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. దీన్ని అధిగమించడానికి ప్రతిరోజూ సమతులాహారం తీసుకోవాలని, వ్యాయామం చేయాలని, మానసికంగా ఉత్సాహంగా ఉండాలని డాక్టర్ భావతేజ తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అంజు ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ డాక్టర్ చల్లా భావతేజను ఘనంగా సత్కరించారు. సంఘ అధ్యక్షులు డివి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంపిడిఒకు ఘన వీడ్కోలు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఎంపిడిఒగా పని చేసి బదిలీ అయిన నారాయణరావుకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఇటీవల బదిలీల్లో భాగంగా కోటనందూరు ఎంపిడిఒగా వెళుతున్న సందర్భంలో పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది సాలువా పూలదండలు వేసి వీడ్కోలు పలికారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్క అధికారీ తనకు సహకరించారని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమోహన్

మానసిక ఆరోగ్యం ముఖ్యం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

మనిషి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించాలంటే మానసిక ఆరోగ్యం ముఖ్యమని ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జి.కృష్ణమోహన్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక వ్యాధి నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రపంచీకరణ నేపథ్యంలో చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమవడంతో మానసిక ఒత్తిడి పెరుగుతుందన్నారు. మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు నిత్యం వ్యాయామం, యోగా, ధ్యానం, ఆధ్యాత్మిక భావాన్ని పెంచుకోవడం ద్వారా ఒత్తిడిని దూరం చేయవచ్చు అని కృష్ణమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, నిమ్మకాయల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాష్టమి పూజలు

ప్రజాశక్తి- సామర్లకోట

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సామర్లకోట పట్టణ, మండల పరిధిలో ఆలయాల్లో దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు మహిళలు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్థానిక భీమేశ్వరాలయంలో, మండల పట్టణ పరిధిలో అన్ని అమ్మవార్ల ఆలయాల్లో దుర్గాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో వెంకట రమణ, అంజి బాబు, సుందర రామయ్య, వినయ్, సోమేశ్వర శర్మ, రాజ గోపాలశర్మ, ఆలయ సూపరెంటెండెంట్ ఈశ్వరరావు, ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెదబ్రహ్మదేవంలో వింజమూరి సుబ్రహ్మణ్య శర్మ, తోటకూర గంగాధర్, వింజమూరి విశ్వనాథ్, టి.వి.వి.సత్యనారాయణ, నువ్వుల వెంకటరాజు, బాబ్జీ, సూర్య చంద్ర రావు పాల్గొన్నారు.

యానాం వార్తలు

ఫార్మా కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం రూరల్

నియోజకవర్గంలో ఐదు ఫార్మా పరిశ్రమలలో సుమారు 200 వరకు మహిళా కార్మికులు పని చేస్తున్నారని, వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఇఎస్ఐ, పిఎఫ్ బోనస్ లాంటి సౌకర్యాలు కల్పించడం లేదని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, కన్వీనర్ కె.సత్యనారాయణ తెలిపారు. సంవత్సరానికి ఒకసారి ఇంక్రిమెంట్ వేయాల్సి ఉండగా ఇంతవరకు ఇంక్రిమెంట్ వేయలేదన్నారు. కార్మిక సమస్యలపై అనేక సార్లు లేబర్ డిపార్ట్మెంట్, పరిశ్రమ యాజమాన్యాల దష్టికి తీసుకెళ్లినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కరించలేదని వారు ఆరోపించారు. మహిళా కార్మికులను భయపెట్టి పని చేయుచుకుంటున్నారన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువులు ధరలు విపరీతంగా పెరుగుతుంటే యాజమాన్యం మాత్రం లాభాలు చూసుకుంటున్నాయన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినప్పటికీ ఏ ఒక్క పరిశ్రమల్లో కూడా అమలు కావడం లేదన్నారు. షెల్డమ్, సీజనల్, గ్రీన్ పార్క్, లార్డ్ వెంకీ పరిశ్రమల్లో కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు.

వివిధ వేషధారణలో విద్యార్థులు

వివిధ స్కూళ్లలో విజయదశమి వేడుకలు

ప్రజాశక్తి - యానాం

యానాంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక గోపాల్ నగర్ శ్రీవేద పబ్లిక్ స్కూల్లో చైర్మన్ గుత్తుల గోవింద జయ రామారావు ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బందం దశమి యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపారు. అనంతరం వేడుకల్లో భారతీయ సంస్కృతీ సాంప్రదాయ దుస్తులు ధరించి తెలుగుదనం ఉట్టిపడేలా కనుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అర్జున్, నీతూ హరితో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా అంతరిక్ష దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో భాగంగా గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త యాళ్ల శివ ప్రసాద్ మాట్లాడుతూ సోవియట్ యూనియన్ 1957 అక్టోబర్ 4న మొట్టమొదటిగా మానవ రహిత ఉపగ్రహాన్ని నింగులోకి పంపిందన్నారు. ఆ తర్వాత పది సంవత్సరాలకు అనగా 1967 అక్టోబర్ 10న మరొక ఉపగ్రహాన్ని పంపడంతో ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుండి 10 వరకు అంతరిక్ష వారోత్సవాలను నిర్వహించుకుంటున్నామని అన్నారు. అంతరిక్షాన్ని శాంతి ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని దానిని దుర్వినియోగం చేయరాదని ఐక్యరాజ్యసమితి తీర్మానించిందని అన్నారు. ఆ దిశగా సభ్య దేశాల మధ్య ఒడంబడిక కుదిరిందని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఇందుగల ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్స్ విక్రమ్ అంబాలాల్ సారాభాయ్ నేతత్వంలో 1963లో అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పాటు చేశారని అన్నారు. అనంతరం శివ ప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, సంగిశెట్టి వెంకటరమణ, ఎస్.శ్రీనగేష్, చింతపల్లి సుబ్బారావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దృష్టి దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ దష్టి దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ మానవ శరీర అవయవాల్లో కళ్ళకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. కంటి చూపు లేకపోతే అంతా అంధకారమేనని అన్నారు. కంప్యూటర్, లాప్‌టాప్, స్మార్ట్ ఫోన్లతో వయసు తారతమ్యత లేకుండా కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాతావరణ కాలుష్యం, ప్రమాదాలు, రసాయన పరిశ్రమలలో పనిచేసే వారికి, విటమిన్ల లోపం, అధిక రక్తపోటు, మధుమేహం వల్ల కూడా కంటి చూపు మందగిస్తుందని అన్నారు. వంశపారంపర్యంగా కూడా కంటిచూపు సమస్య ఏర్పడుతుందని అన్నారు. దాన్ని అధిగమించడానికి సామాజిక మాధ్యమాలను పరిమితంగా ఉపయోగించాలని, ఆకుకూరలు, పండ్లు అధికంగా తీసుకోవాలని కుమార్ యాదవ్ తెలిపారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ఎస్.శ్రీనగేష్, ప్రసాద్ నాయుడు పాల్గొన్నారు.

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో: కాకినాడ

G.O.P.No.57/2024

Between

విల్ల మణి @ రాజ్యలక్ష్మి ... పిటీషనరు

మరియు

నిల్ ... రెస్పాండెంట్లు

ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు తన మైనర్ కుమారుడు విల్ల స్వామినాయుడు గారి తరుపున తనకు వారసత్వ రీత్యా సంక్రమించిన దిగువ షెడ్యూలు ఆస్థియందు తన వాటాను విక్రయించుటకు అనుమతిని కోరుతూ పై పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషను విషయములో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న **ది. 28-10-2024** సం॥ తేదీన **ఉదయం గం.10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరు అయ్యి తమ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల సదరు తీర్పు పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సబు రిజిష్టారు లో జేరిన కాకినాడ సూర్యనారాయణపురం, కాకినాడ మున్సిపల్ ఏరియాలో జేరిన డోరు నెం. 30-8-41, వార్డు నెం. 32, బ్లాకునెం.30, చ॥గ॥ 30.6లు లేక 25.50 చ॥మీటర్లు ఖాళీ స్థలమునకు హద్దులు : **తూర్పు :** 12 అ॥ లేక 3.66 మీ॥ 4అ॥ వెడల్పు గల సందు మార్గం. **పడమర :** 12 అ॥ లేక 3.66 మీ॥ 2 అ॥ వెడల్పుగల సందు మార్గం. **ఉత్తరం :** 23 అ॥ లేక 7.01 మీ॥ కాకర సత్తిబాబు గారి ఖాళీస్థలం. **దక్షిణం:** 23 అ॥ లేక 7.01 మీ॥ లక్ష్మణరావుగారి ఖాళీ స్థలం.

సదరు హద్దుల మధ్యస్తమైన చ॥గ॥ 30.6 లేక 25.50 చ॥మీ ఖాళీ స్థలం అందలి మామూలు మార్గములు, యావత్తు యీజిమెంటు హక్కులతో సహా.

సాధనాల బాలకృష్ణారావు,
పిటీషనరు తరుపు న్యాయవాది, కాకినాడ.
ఫోన్: 98852 66298, 83411 44738
కాకినాడ
9-10-2024

In the Court of the II Additional Senior Civil Judge, Kakinada

O.S. No. 62 of 2017

Between:

Penkey Visweswara Rao ...*Plaintiff*

AND

Anyam Govindu and Others ...*Defendants*

To: Defendant-8:

D-8: Pepakayala Lakshmi, W/o. Jagadeesh, R/o. D.No. 6-13, Rice Mill Street, Kajuluru, East Godavari Dist., Present Kakinada District.

పై నెంబరు దావాలో 8వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 21-10-2024** సం॥రం **తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 9440323951

నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల ప్రక్రియపై సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురంసిటీ

స్థానిక కలెక్టరేట్లో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై గురువారంకలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఇరిగేషన్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లెక్టర్ మాట్లాడుతూ.. నీటి వినియోగ దారుల సంఘాల ద్వారా సాగునీటిని రైతులకు సజావుగా సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి.. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 24 వరకు 40 రోజుల కాలవ్యవధిలో నీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికలు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాకు సంబంధించి గోదావరి మధ్య డెల్టా ప్రాజెక్టు కమిటీ లో 9 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 56 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయన్నారు.. గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ లో 8 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉండగా .. 5 మాత్రమే అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోకి వస్తాయని.. 32 నీటి వినియోగదారుల సంఘాలు ఉన్నాయన్నారు. వీటన్నిటికీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఒక్కొక్క నీటి వినియోగదారుల సంఘంలో 12 టెరిటోరియల్ నియోజకవర్గాలు (టిసి) (టెరిటోరియల్ కాన్స్టిఎన్సి) ఉంటాయని.. ఒక్కొక్క టెరిటోరియల్ కాన్స్టెన్సీలో 600 నుంచి 700 ఎకరాల ఆయకట్టు ఉంటుందని తెలిపారు. టైం లైన్ వారీగా ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు చేపట్టవలసిన చర్యలను అధికారులకు వివరించారు. అక్టోబర్ 16న నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుందన్నారు. అక్టోబర్ 26న టిసిల వివరాలను ఇరిగేషన్ అధికారులు ప్రచురి ంచాలన్నారు. 29 న తుది టీసీల వివరాలను ప్రచురించాలన్నారు. నవంబర్ 5న టీసీలలో ఓటర్ల జాబితా అని రెవెన్యూ అధికారులు తయారు చేయాలన్నారు. నవంబర్ 8న తుది ఓటరు జాబితా ప్రచురిం చాలన్నారు. నవంబర్ 15న నీటి టెరిటోరియల్ నియోజకవర్గాలకు,వినియోగదారుల సంఘా లకు , డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ప్రాజెక్ట్ కమిటీలకు ఎలక్షన్ నోటిఫికేషన్ విడుదల చేస్తారన్నారు. నవంబర్ 18న టిసిలకు, నీటి వినియోగదారుల సంఘాలకు 21న డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 24న ప్రాజెక్ట్ కమిటీలకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల సమక్షంలో ఎన్నికలు నిర్వహిస్తారన్నారు. టెరిటోరియల్ నియోజకవర్గాల్లో భూమి కలిగిన రైతులను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత రెవెన్యూ అధికారులదే అని తెలిపారు. రెండు లేదా అంతకంటే ఎక్కువ టెరిటోరియల్ నియోజకవర్గాలలో భూములు కలిగిన వ్యక్తులకు ఏ టెరిటోరియల్ నియోజకవర్గంలో అయితే అధికంగా భూమి ఉందో ఆ నియోజకవర్గంలో మాత్రమే ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు. సిసిఆర్‌సి కార్డులు కలిగిన కౌలు రైతులకు కూడా ఓటు హక్కు కల్పించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులకు ఎటువంటి నీటి పన్నుల బకాయిలు ఉండకూడదని పేర్కొన్నారు. కొన్ని టిసిల్లో పట్టణీకరణ కారణంగా తక్కువ సంఖ్యలో రైతులు ఉన్నారని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చిన నేపథ్యంలో సంబంధిత టిసిల్లోని రైతులను సమీప టిసిలలోకి మార్చే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు పరస్పరం సహకరించుకుంటూ సాగునీటి సంఘాలకు సజావుగా ఎన్నికల ను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్రీనివాస్, అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కె. మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ బానో, ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్‌కుమార్

పాల్గొన్న పలు శాఖల అధికారులు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్
కోనసీమ జిల్లా కలెక్టర్
ఆర్.మహేష్‌కుమార్

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో: కాకినాడ

G.O.P.No.58/2024

Between

కోశెట్టి వెంకటలక్ష్మి ... పిటీషనరు

మరియు

నిల్ ... రెస్పాండెంట్లు

ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు తన మైనర్ కుమారుడు 1) కోశెట్టి ఆదిత్య శ్రీనివాస్ మరియు మైనర్ కుమార్తె కోశెట్టి నవ్య అంబిక గార్ల తరుపున వారికి వారసత్వ రీత్యా సంక్రమించిన దిగువ షెడ్యూలు ఆస్థియందు వారి వాటాను విక్రయించుటకు అనుమతిని కోరుతూ పై పిటీషను దాఖలు చేసుకుని యున్నారు. సదరు పిటీషను విషయములో ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు ఉన్న **ది. 28-10-2024** సం॥ తేదీన **ఉదయం గం.10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరు అయ్యి తమ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల సదరు తీర్పు పరోక్షమందు తీర్మానించబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిఫల్ కార్పొరేషన్, కాకినాడ సబు రిజిష్టారులో జేరిన వార్డునెం. 12, బ్లాక్ నెం. 30, సూర్యనారాయణపురం T.S.No. 958 చ॥గ॥ 60 గ॥ లేక 16 మీ. డోర్‌నెం. 30-8-41/ఎ, ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ మరియు 1వ అంతస్థుకి హద్దులు : **తూర్పు :** 46.00 అ॥ లేక 14.03 మీ॥ పచ్చాడి అప్పారావుగారి డాబా ఇల్లు. **పడమర :** 46.00 అ॥ లేక 14.03 మీ॥ కాకర వీరమ్మగారి స్థలం (ప్రాపర్టీ). **ఉత్తరం :** 11.07 అ॥ లేక 3.56 మీ॥ జాయింట్ వేస్. **దక్షిణం:** 11.07 అ॥ లేక 3.56 మీ॥ రోడ్డు.

సదరు హద్దుల మధ్య, దారి మార్గం, నీటి మార్గం కరెంటు కనెక్షన్ వగైరాలతో సహా ఈజిమెంటు హక్కులతో సహా.

సాధనాల బాలకృష్ణారావు,
పిటీషనరు తరుపు న్యాయవాది, కాకినాడ.
ఫోన్: 98852 66298, 83411 44738
కాకినాడ
9-10-2024

In the Court of the IInd Additional Senior Civil Judge at Kakinada

A.S. No. 108/2023

Between:

Koppisetti Subbarao ...*Appellant*

AND

Yandamuri Veeranna and Others ...*Respondents*

To:

Respondents:

R-6: Boda Ramudamma, W/o. Nageswara Rao, Hindu, aged 43 years, R/o. D.No. 3-1-3, Brownpeta Street No.1, Samalkota Mandal.

R-8: Kannuru Rambabu, S/o. Suryanarayana, Hindu, aged 52 years, R/o. Brownpeta, Samalkota Mandal.

R-9: Kannuru Gangamma, W/o. Krishna, Hindu, aged 49 years, R/o. Brownpeta, Samalkota Mandal.

పై నెంబరు అప్పీలులో 6వ, 8వ మరియు 9వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారాను, పోస్టల్ ద్వారాను ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-10-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల అప్పీలు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

KOKA VENKATA KRISHNA RAO
DOKALA SRINIVASA RAO
Advocates, Pratap Nagar
Kakinada Cell: 9000054365

బురదమయంగా తహశీల్దార్ కార్యాలయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం తహశీల్దారు కార్యాలయం నూతన భవనం నిర్మించి ఏళ్ల గడుస్తున్నా ఈనాటికీ కార్యాలయం కాంప్లెక్స్‌లో రోడ్లు నిర్మించకపోవడంతో వర్షం కురిసినప్పుడు గోతుల్లో బురద నీరు చేరుతోంది. రోజుల తరబడి కార్యాలయాలకు వచ్చే ప్రజలు అవస్థలు పడుతున్నారు. గురువారం ఉదయం కురిసిన వర్షానికి గోతులన్నీ బురద నీటిమయంగా మారిపోవడంతో వివిధ పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలు అవస్థలు పడ్డారు. అనేక సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో సబ్ ట్రెజరీ కార్యాలయం, హౌసింగ్, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ, స్త్రీ శక్తి, ఐసిడిఎస్, ఎస్‌సి వెల్ఫేర్ కార్యాలయాలు ఉన్నాయి. తహశీల్దారు కార్యాలయం ఎదురుగా గుంతల్లో బురద నీరు చేరడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే సిబ్బంది, ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని సిపిఎం శాఖా కార్యదర్శి సిరపరపు శ్రీనివాస్, డి.క్రాంతి కుమార్ అన్నారు. వాహనాలపై వెళ్లే వారు అనేకసార్లు ఈ గోతుల్లో పడి ప్రమాదాలకు గురయ్యారన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా బురద నీటి గుంటలు

సర్టిఫికెట్ పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, కొమరగిరిపట్నం గ్రామానికి చెందిన పి.ఎస్.ఎస్.ఎన్.వి.అనసూయ దేవి, D/o. పిండి సత్యనారాయణమూర్తి కు చెందిన ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ పడిపోయినది. **రిజిష్టర్ నెంబర్: 305236025.** ది. 01-10-2024 తేదీన కొమరగిరిపట్నం నుండి అల్లవరం సెంటర్‌కు వెళ్లి ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్‌ను జిరాక్స్ తీయించుకొని మోటర్ సైకిల్‌పై తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

పిండి సత్యనారాయణమూర్తి
S/o. అప్పారావు, కొమరగిరిపట్నం
అల్లవరం మండలం, సెల్ : 9440770243